**పత్రికా ప్రకటన**

**మీడియా బులెటిన్ నెం. 105**

**తేదీ: 06/04/2020 - 10:00 AM**

## నేటి కోవిడ్19 పాజిటివ్ కేసుల వివరాలు:

- రాష్ట్రంలో నిన్న సాయంత్రం 6 నుంచి ఉదయం 9 వరకు జరిగిన కోవిడ్19 పరీక్షల్లో కొత్త గా 14 కేసు లు నమోదయ్యాయి. విశాఖపట్నం లో 5, అనంతపూర్ లో 3, కర్నూల్ లో 3, గుంటూరు లో 2, పశ్చిమ గోదావరి లో 1 కేసు నమోదయ్యాయి.
- కొత్తగా నమోదైన 14 కేసుల తో కలిపి రాష్ట్రం లో మొత్తం కోవిడ్ పాజిటివ్ కేసు ల సంఖ్య 266 కి పెరిగింది

## కోవిడ్19 నుంచి కోలుకున్న వారి సంఖ్య :

- రాష్ట్రం లో ఇప్పటి వరకు ఐదుగురు పేషెంట్స్ రికవరీ అయి డిశ్చార్జ్ చేయబడ్డారు

**జిల్లాల వారి గా కోవిడ్19 పాజిటివ్ కేసుల సంఖ్య :**

| S.No | District | Positive | Recovered & Discharged |
|---|---|---|---|
| 1 | Ananthapur | 6 | |
| 2 | Chittoor | 17 | |
| 3 | East Godavari | 11 | 1 |
| 4 | Guntur | 32 | |
| 5 | Kadapa | 23 | |
| 6 | Krishna | 28 | 1 |
| 7 | Kurnool | 56 | |
| 8 | Nellore | 34 | 1 |
| 9 | Prakasam | 23 | 1 |
| 10 | Srikakulam | 0 | |
| 11 | Vishakapatnam | 20 | 1 |
| 12 | Vizianagaram | 0 | |
| 13 | West Godavari | 16 | |
| **Total** | | **266** | **5** |

**కోవిడ్19 వల్ల మరణించిన వారి వివరాలు :**

- అనంతపూర్ జిల్లాకు చెందిన 64 ఏళ్ల పేషెంట్ (మక్కా నుంచి తిరిగి వచ్చిన అతని కాంటాక్ట్ ) 1.04.2020 న తెల్లవారుజామున 1 గంటలకు జిజిహెచ్ అనంతపురంలో చేరారు. వెంటనే కోవిడ్ పరీక్షకై అతని సాంపిల్ ని తీసుకోవటం జరిగింది. ఆసుపత్రిలో చేరినప్పుడు ఆయన పరిస్థితి విషమంగా ఉంది. ఇతనికి ఇంతకముందు సిఓపిడి వైద్య సమస్యలు ఉన్నాయి. కోవిడ్ పాజిటివ్ నిర్ధారించబడ్డ ఈ పేషెంట్ 04.04.2020 న ఉదయం 7:30 గంటలకు మరణించారు.

- కృష్ణ జిల్లా, మచిలీపట్టణం కి  చెందిన 55 ఏళ్ల పేషెంట్ 02.04.2020 అర్ధరాత్రి సమయం లో డిహెచ్ మచిలిపట్నంలో అస్వస్థతో చేరారు, 2 రోజుల తరువాత అతనిలో  కోవిడ్ వైరస్ లక్షణాలని గుర్తించి 04.04.2020 న జిజిహెచ్ విజయవాడకు పంపించారు. అక్కడ కోవిడ్ పరీక్షకి సాంపిల్ తీసుకోవటం జరిగింది. అతనికి ఇంతకముందు ఉబ్బసం మరియు బ్రోన్కైటిస్ వైద్య సమస్యలు ఉన్నాయి. అతను 27.02.2020 న వ్యాపార పర్యటనకై ఒరిస్సాలోని బెర్హంపూర్ వెళ్లి 29.02.2020 న రైలులో తిరిగి వచ్చాడు. మళ్ళీ 19.03.2020 న విజయవాడలోని వన్ టౌన్ కు వెళ్లారు. కోవిడ్ పాజిటివ్ నిర్ధారించబడ్డ ఈ పేషెంట్  04.04.2020 న రాత్రి 8:00 గంటలకు మరణించాడు.

**-State Nodal Officer**